

సీఎం రిలీఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 6: పేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఎంతో భరోసాను అందిస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 176 మందికి రూ.76,13500 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శైలజాఆగిరెడ్డి, మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు వెంకటేశ్, మహేందర్, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, నాయకులు శ్రీనివాస్, రామచంద్రయ్య, నరేందర్‌గౌడ్ ఉన్నారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 6 : మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.6.75 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులతో పాటుగా పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీలోని సమస్యలను పరిష్కరించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, వైస్ చైర్‌పర్సన్ హరిత, కౌన్సిలర్లు అయిలయ్య, కంబాలపల్లి ధన్‌రాజ్, బాలరాజ్, మంగమ్మ, ఉదయశ్రీ, శ్రీలత, హరిత, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ సత్యనారాయణ, ఏఈలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తప్పిపోయిన బాలుడి అప్పగింత

ఆదిబట్ల, సెప్టెంబర్ 6: ఇంటి నుంచి తప్పిపోయిన బాలుడిని అరగంటలో తన తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మణపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలోని ఇరానీ టీ హోటల్ సమీపంలో 3 సంవత్సరాలు ఓ బాలుడు రోడ్డుపై తిరుగుతున్నాడని గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఆదిబట్ల పోలీసులకు ఫోన్ కాల్ వచ్చింది. వెంటనే ఆదిబట్ల పోలీసులు సుదర్శన్, డ్రైవర్ మహేశ్ ఘటనా స్థలానికి చేరుకుని బాలుడి ఛాయా చిత్రాలు స్థానిక వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారు. అతడి చిరునామాను కనుక్కొని బాలుడిని తల్లిదండ్రులు నేనావత్ నవీన్‌నాయక్, తల్లి మమతకు ఆదిబట్ల పోలీసులు అప్పగించారు. తల్లిందండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి బాలుడిని సకాలంలో రక్షించిన పోలీసులను సీఐ రాఘవేందర్‌రెడ్డి ప్రశంసించారు.

దరఖాస్తుల ఆహ్వానం

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 6 : షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కమల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో తెలుగు, ఇంగ్లిష్ బోధించేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పోస్టుల కోసం ఆయా సబ్జెక్టులో 55శాతం ఉత్తీర్ణత ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు కనీసం 50శాతం ఉత్తీర్ణత ఉండాలన్నారు. నీట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 9వరకు కళాశాలలో దరఖాస్తులు ఇవ్వాలన్నారు. ఈ నెల 10న హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి కృషి

ఆదిబట్ల,సెప్టెంబర్ 6: మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ ఒకటోవార్డులో రూ 11లక్షల నిధులతో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్‌గౌడ్, కౌన్సిలర్లు లావణ్య, మాజీ సర్పంచ్ భూపతిగళ్ల రాజు, సాయిబాబాగౌడ్, రజనీకాంత్‌గౌడ్, శ్రీశైలం, నర్సింహ్మ, కమిషనర్ బాలకృష్ణ, ఏఈ వీరాంజనేయులు పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

కడ్తాల్ (తలకొండపల్లి), సెప్టెంబర్ 6: ప్రజలు పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆమనగల్లు సీఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేశ్ చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిర్వాహకులు బాధ్యత వహించాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రంగారెడ్డి, ఎంపీడీవో శ్రీకాంత్, ఎస్ఐ శ్రీకాంత్, ఏంపీవో రాఘవులు, మాజీ సర్పంచ్‌లు జ్యోతయ్య, కుమార్, మోహన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అనిల్, నాయకులు సంజూపాషా, ఆజీమ్, కోటేశ్వర్, మహేశ్ పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు కుర్చీలు అందజేత

సంఘం మహిళలకు కుర్చీలను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మల్లప్ప

మంచాల, సెప్టెంబర్ 6: మండల పరిధిలోని జాపాల గ్రామంలోని డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు బీఆర్ఎస్ నాయకుడు మల్లప్ప తన సొంత డబ్బులతో 8కుర్చీలను శుక్రవారం డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు స్వప్న, వీబీకేలు లింగంపల్లి మంజుల, లక్ష్మి, గ్రామ సంఘం అధ్యక్షురాలు ఉమారాణి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన



శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

చేవెళ్లరూరల్, సెప్టెంబర్ 6 : మండల పరిధి ఊరెళ్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి దవాఖాన సౌజన్యంతో మాజీ వైస్ ఎంపీపీ కర్నెశివ ప్రసాద్ ఆధ్వర్యంలో 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహ్మద్ జహంగీర్, మాజీ ఉప సర్పంచ్ విఠలయ్య, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఆర్డీవో సాయిరాంకు వినతి పత్రాన్ని అందజేస్తున్న సీపీఐ నాయకులు

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 6: అకాల వర్షాలతో పంట, ఇండ్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే.రామస్వామి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సీపీఐ నాయకులు ర్యాలీగా వెళ్లి చేవెళ్ల ఆర్డీవో సాయిరామ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాల కారణంగా మరణించిన కుటుంబాలకు రూ. 20లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని విన్నవించారు. వారి వెంట రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు శ్రీను, జంగయ్య, గోపాల్‌రెడ్డి, మక్బుల్, శివ, మంజుల ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నందిగామ, సెప్టెంబర్ 6: నందిగామ మండలం బండోనిగూడ మాజీ సర్పంచ్ జట్ట కుమార్ సొంత ఖర్చులతో బండోనిగూడ తండాలో బోరు మోటరును ఏర్పాటు చేసి శుక్రవారం గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రవీందర్, గ్రామస్తులు బుచ్చయ్య, సములయ్య, రవి, శంకర్, రమేశ్, లక్ష్మణ్, రాజయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కడ్తాల్, సెప్టెంబర్ 6: మండల కేంద్రానికి చెందిన సూదయాదమ్మ, గొంగళ్ల వెంకటమ్మ, తల్లోజు బాలచారి, కుక్కల నర్సింహ ఇటీవల మృతి చెందారు. శుక్రవారం బాధిత కుటుంబాలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం వారికి 3వేల చొప్పున రూ.12వేలు ఆర్థిక అందజేశారు. ఆయన వెంట నాయకులు రాములు, రాఘవచారి, జనార్దన్‌చారి, వెంకటేశ్, జంగయ్య, బీరయ్య, రమేశ్‌చారి, విక్రమ్, చెన్నయ్య, వెంకటయ్య, పాండు, యాదయ్య, నర్సింహ, శివగౌడ్, నాగరాజు, బాలకృష్ణ, సోనూ, మురళి, అంజి, మహేశ్, ప్రశాంత్ ఉన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కడ్తాల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దశరథ్‌నాయక్, ఆనంద్, నాయకులు

పెద్దఅంబర్‌పేట: తట్టిఅన్నారం జడ్పీ పాఠశాలలో సన్మానం పొందిన గురువులు

కడ్తాల్, సెప్టెంబర్ 6: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం జంగయ్య, ఉపాధ్యాయురాలు జ్యోతిర్మయి, పీడీ భీముడునాయక్ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులను మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనంద్, మాజీ సర్పంచ్‌లు హరిచంద్ నాయక్, యాదయ్య, సులోచన, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు నర్సింహ, సాయిలు, లక్ష్మణాచారి, రామచంద్రయ్య, కృష్ణ, అంజి, రాఘవేందర్, వెంకటేశ్, గణేశ్, జంగయ్య, మహేశ్, సేవ్యా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గురువులకు సత్కారం

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న టీచర్లు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలను కౌన్సిలర్ దేవిడి గీతా వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. టీచర్ల చేతుల్లోనే విద్యార్థుల భవిత ఉన్నదన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు కొండల్‌రెడ్డి, రూప్‌సింగ్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుత్బుల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు గ్రహీత కలకొండ కృష్ణయ్య, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గోవర్ధన్‌రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ప్రతినిధులు సుజాత, లావణ్య, హెచ్ఎం జగదీశ్వర్ పాల్గొన్నారు.

మొయినాబాద్ : మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంజర్ల శేఖర్, సంఘం సభ్యులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులుగౌడ్, మాజీ వార్డు సభ్యులు జ్యోతీప్రకాశ్, ఉపాధ్యక్షుడు షాబాద్ సందీప్ కుమార్, టిల్లు, నవీన్, ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, రోహిత్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు రాకేశ్‌కు అవార్డు ప్రదానం

ఇబ్రహీంపట్నంరూరల్ : ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని 2024 ప్రభుత్వ ఉత్తమ అధ్యాపకుల అవార్డుకు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న చింతల రాకేష్‌ను ఎంపిక చేసింది. ఈ మేరకు గురువారం నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించిన అవార్డుల అందజేత కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, ఎమ్మెల్సీలు కోదండరాం, నర్సిరెడ్డి, ఏవీఎం రెడ్డి, రఘోత్తంరెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వెంకటేశం అవార్డు అందజేశారు.

హిమాయత్‌నగర్ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అంబేద్కర్ సంఘం సభ్యులు

ఇబ్రహీంపట్నం రూరల్ : అవార్డు అందుకుంటున్న అధ్యాపకుడు రాకేశ్

గోవిందు ముసిలయ్యకు ఘన నివాళి

-వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, బీఆర్ఎస్ నాయకులు

గోవిందు ముసిలయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

నందిగామ, సెప్టెంబర్ 6: నర్సప్పగూడ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీటీగా సుదీర్ఘ కాలం గ్రామానికి సేవలు అందించిన గోవిందు ముసిలయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం షాద్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ముసిలయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గోవిందు అశోక్, గోవిందు, జట్ట కుమార్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విఠల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పద్మారెడ్డి, కృష్ణ, నాయకులు దేవేందర్‌యాదవ్, కోస్గి శ్రీనివాస్, గోవిందు యాదయ్య, గోపాల్, శ్రీశైలం, కుమార్, సుదర్శన్‌గౌడ్, యాదయ్యగౌడ్, రాజు, సాములయ్య, కృష్ణగౌడ్, రవీందర్, శేఖర్, భూపాల్ పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

బీసీసేన జాతీయ అధ్యక్షుడు కృష్ణయాదవ్
షాబాద్‌లో బీసీ ఐక్యవేదిక విస్తృత స్థాయి సమావేశం

షాబాద్, సెప్టెంబర్ 6: ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టి, బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో బీసీ ఐక్యవేదిక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్ల విషయంలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 23శాతం నుంచి 42శాతానికి పెంచాలని కోరారు. కులగణన చేపట్టి, బీసీల రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నర్సింహులు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు లింగం, ప్రధాన కార్యదర్శి మాసయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, రజక సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షుడు చంద్రయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, నాయకులు రవీందర్, నారాయణ, స్వామి, చెన్నయ్య, మల్లేశ్, జంగయ్య, శ్రీను, రవి, హరిశంకర్, సురేశ్, యాదగిరి, వెంకటేశ్, మహేశ్, శివలింగం గౌడ్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్, బీసీ సంఘం నాయకులు

వ్యాధులు పట్ల జాగ్రత్తలు పాటించాలి

వైద్య శిబిరంలో మందులు అందజేస్తున్న ఉప్పల వెంకటేశ్, నాయకులు

కడ్తాల్, సెప్టెంబర్ 6: వానకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్–లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సంయుక్త ఆధ్వర్యంలో, కామినేని దవాఖాన వైద్యులు అఖిల్, అనిల్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 243 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ శిబిరంలో మాజీ సర్పంచ్‌లు యాదయ్య, జ్యోతయ్య, మాజీ ఎంపీటీసీ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, నాయకులు శ్రీశైలంయాదవ్, జానయ్య, మనోహర్, ఆంజనేయులు, రాఘవేందర్‌గౌడ్, యాదయ్య, సుధాకర్, శేఖర్, కుమార్, నర్సింహ, సుభద్ర, ఆనంద్, శివ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

మట్టి గణపతులే శ్రేయస్కరం

చేవెళ్లరూరల్ : మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి

చేవెళ్లరూరల్, సెప్టెంబర్ 6 : పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులే శ్రేయస్కరమని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి గణపతుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటరామిరెడ్డి, కౌన్సిల్ సభ్యులు వాణీప్రకాష్, మేనేజర్ అంజన్ కుమార్, ఏఈ సాయి కిశోర్, మెడికల్ ఆఫీసర్ రేవతిరెడ్డి, ప్రశాంతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

షాబాద్ : మండల కేంద్రంలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు సుధీర్, మల్లికార్జున్, బస్వరాజ్ పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : చేవెళ్ల మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి పుష్కరిణి వద్ద ఉన్న హనుమాన్ దేవాలయంలో భక్తులకు మట్టి వినాయక ప్రతిమలను పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంతులు కృష్ణన్, ప్రవీణ్, శ్రీనివాస్‌చారి, సత్తి పాల్గొన్నారు.

షాబాద్‌లో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్

చేవెళ్లటౌన్: మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు

మానవత్వం చాటిన వైద్యాధికారులు

చిన్నారి అక్షితతో ప్రభుత్వ వైద్యాధికారులు పరీక్షిత్ నరేందర్, నాగరాజు

ఆమనగల్లు, సెప్టెంబర్ 6: ఆమనగల్లు ప్రభుత్వ దవాఖానలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు పరీక్షిత్ నరేందర్, నాగరాజు శుక్రవారం తమ విధులు ముగించుకొని వెళుతుండగా, ఆమనగల్లు సమీపంలోని సాయిబాబా మందిరం వద్ద నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట గుంపెన్‌పల్లి నుంచి హైదరాబాద్‌కు ఆటోలో ప్రయాణిస్తున్న రాజేశ్వరి, భరత్ దంపతుల 15 నెలల చిన్నారి అక్షిత ప్రాణాపాయస్థితిలో అపస్మారకస్థితిలో ఉండగా, అది గమనించిన వైద్యులు పరీక్షిత్ నరేందర్, నాగరాజు తమ వాహనాన్ని ఆపి సదరు చిన్నారి వద్దకు వెళ్లి సీపీఆర్ చేసి చిన్నారి ప్రాణాలను కాపాడారు. అనంతరం చిన్నారి తల్లిదండ్రులు వైద్యాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 6 : బదిలీలు, పదోన్నతులు చేపట్టి ప్రభుత్వం నేటికీ ఉపాధ్యాయుల జూలై నెల వేతనాలు మంజూరు చేయకపోవటం శోచనీయమని ఎస్టీయూ రంగారెడ్డిజిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగారెడ్డి అన్నారు. సభ్యత్వ నమోదులో భాగంగా శుక్రవారం మండలంలోని దండుమైలారం, రాయపోల్, పోల్కంపల్లి, నాగన్‌పల్లి, పోచారం, ఎలిమినేడు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు నెలల డీఏలతో పాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లేశ్, తిరుమలేశ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, యాదగిరి, గోపాల్, బాలకృష్ణ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో

వేగం పెంచాలి

కొత్తూరు, సెప్టెంబర్ 6: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలువాలంటే గడపగడపకూ తిరిగి సభ్యత్వ నమోదు చేయించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. కొత్తూరు మండలం, మున్సిపాలిటీలో మున్సిపాలిటీ అధ్యక్షుడు నాగరాజుచారి ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ సభ్యత్వ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి , చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి మల్లారెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్‌లో